# బిజినెస్

## ఐటీ ఉద్యోగులకు షాకింగ్ న్యూస్

### 14 గంటల పనికి ప్రతిపాదనలు

ఇటీవల కర్ణాటకలో రోజు రోజుకు కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రైవేట్ కంపెనీల్లో స్థానికులకు రిజర్వేషన్లు కల్పించే ప్రతిపాదనలు రాగా, దీనిపై వ్యతిరేకత రావడంతో ప్రస్తుతం పక్కన పెట్టారు. తాజాగా కర్ణాటకలోని ఐటీ సంస్థలు ఉద్యోగుల పని వేళలను 12 గంటల నుంచి 14 గంటలకు పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు సమాచారం. ఐటీ కంపెనీలు తమ ప్రతిపాదనను కర్ణాటక షాప్స్ అండ్ కమర్షియల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, 1961 రివిజన్లో పొందుపరచాలని కోరుతున్నట్లు నివేదిక పేర్కొంది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కూడా చట్టాన్ని సవరించే యోచనలో ఉందని తెలుస్తుంది.దీంతో ఐటీ రంగంలో పనిచేస్తున్న టెక్కీలు ఆందోళన చెందతున్నారు. పనిగంటలు పెంచడం ద్వారా తమ ఆరోగ్యం క్షీణించడంతో పాటు లేఆఫ్స్ కు దారితీస్తుందని ఐటీ ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతం, ఉన్న కార్మిక చట్టాల ప్రకారం, 12 గంటల పని సమయం ఉంది.

దీనిలో10 గంటలు అసలు కాగా, 2 గంటల ఓవర్టైమ్ ఉంది. అయితే కొత్త ప్రతిపాదనలు అమల్లోకి వస్తే, 14 గంటల పని వేళలో 12 గంటల పనిసమయంతో పాటు 2 గంటల ఓవర్టైమ్ ఉండనుంది.కొత్త ప్రతిపాదన ద్వారా ఐటి/ఐటిఈఎస్/బిపిఓ సెక్టార్లోని ఉద్యోగులు రోజుకు 12 గంటల కంటే ఎక్కువ పని చేయవలసి ఉంటుంది. అదే నెలల్లో 125 గంటలకు మించకూడదు. కర్ణాటక రాష్ట్ర ఐటీ/ఐటీఈఎస్ ఎంప్లాయీస్ యూనియన్ (కేఐటీయూ) ఈ ప్రతిపాదనపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేసింది. ఈ సవరణ వల్ల కంపెనీలు ప్రస్తుత మూడు-షిఫ్ట్ సిస్టమ్ నుంచి రెండు-షిఫ్ట్ సిస్టమ్కు మారే అవకాశం ఉందని, దీని ఫలితంగా మూడింట ఒక వంతు మంది ఉద్యోగులు తమ ఉద్యోగాలను కోల్పోయే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## పేకమేడలా పడిన పసిడి రేటు



ఫెడ్ రేట్ల పెంపు అంచనాలతో అంతర్జాతీయ మార్కెట్లో రికార్డ్ రేంజ్కు ఎగబాకిన పసిడి, లాభాల స్వీకరణతో రెండు రోజుల్లోనే పేకమేడలా కుప్పకూలింది. ప్రస్తుతం, ఔన్స్ (28.35 గ్రాములు) బంగారం ధర 2,402 డాలర్ల వద్ద ఉంది. ఈ రెండు రోజుల్లోనే దాదాపు 80 డాలర్లు తగ్గింది. మన దేశంలో, ఈ రోజు బంగారం ధరల్లో ఎలాంటి మార్పు లేదు. వెండి రేటు కూడా స్థిరంగా ఉంది. హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర ? 73,970 వద్దకుబీ 22 క్యారెట్ల బంగారం ధర ? 67,800 వద్దకుబీ 18 క్యారెట్ల బంగారం ధర ? 55,480 వద్దకు చేరింది. కిలో వెండి ధర హైదరాబాద్ మార్కెట్లో ? 97,650 గా ఉంది. ఏపీ, తెలంగాణవ్యాప్తంగా ఇదే ధర అమల్లో ఉంది. విజయవాడలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర ? 73,970 వద్దకుబీ 22 క్యారెట్ల ఆర్నమెంటు బంగారం ధర ? 67,800 వద్దకుబీ 18 క్యారెట్ల బంగారం ధర ? 55,480 వద్దకు చేరింది. ఇక్కడ కిలో వెండి ధర ? 97,650 గా ఉంది. విశాఖపట్నం మార్కెట్లో బంగారం, వెండికి విజయవాడ రేటే అమలవుతోంది.

## బడ్జెట్ లో స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లకు హ్యాపీ న్యూస్



ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ నేడు కొత్త బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఈ బడ్జెట్, స్టాక్ మార్కెట్ పెట్టుబడిదార్లకు శుభవార్తను అందించే అవకాశం ఉందనిపిస్తోంది.. మూలధన లాభాల పన్నుపై క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్పై ఉపశమనం కల్పించేందుకు బడ్జెట్లో కొన్ని చర్యలు తీసుకోవచ్చని ఊహాగానాలు ఉన్నాయి.నేషనల్ మీడియా నివేదికల ప్రకారం, మూలధన లాభాల పన్ను విషయంలో, ఆస్తి వర్గం %ీ% దానిని హోల్డ్ చేసిన కాలానికి సంబంధించి పెట్టుబడిదార్లలో ఇప్పటికీ కొన్ని అనుమానాలు, గందరగోళం ఉన్నాయి. పెట్టుబడిదార్ల ఆందోళనలను కేంద్ర ప్రభుత్వం అర్థం చేసుకుందని, రాబోయే బడ్జెట్లో ఆ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవచ్చని తెలుస్తోంది. క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్సును మరింత సరళీకరించి ఇన్వెస్టర్లకు ఉపశమనం కల్పించాలని ప్రభుత్వం భావిస్తే, షేర్ మార్కెట్లో పెట్టుబడి పెట్టినవారు సహా వివిధ ఆస్తుల పెట్టుబడిదార్లకు మేలు జరుగుతుంది.

**ఈ బడ్జెట్లో ఎలాంటి మార్పును చూడవచ్చు?** 2018లో, అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ రూ. 1 లక్ష కంటే ఎక్కువ లాభంపై 10 శాతం చొప్పున దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను విధించారు, ఇండెక్సేషన్ ప్రయోజనాన్ని రద్దు చేశారు. ఇండెక్సేషన్ ప్రయోజనాలను మళ్లీ ఈ బడ్జెట్లో ప్రవేశపెట్టవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. దీంతోపాటు లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ విధించే పరిమితిని రూ. 1 లక్ష నుంచి రూ. 3 లక్షలకు పెంచాలన్న డిమాండ్ కూడా వినిపిస్తోంది. ఇది స్టాక్ మార్కెట్ పెట్టుబడిదార్లకు, ముఖ్యంగా మ్యూచువల్ ఫండ్స్లో పెట్టుబడి పెట్టేవారికి లాభదాయకమైన డీల్ అవుతుంది. షేర్లపై మూలధన లాభాల పన్ను విషయంలో ప్రస్తుతం ఉన్న రూల్స్ ప్రస్తుత నిబంధనల ప్రకారం, లిస్టెడ్ షేర్ను కొన్న నాటి నుంచి ఒక సంవత్సరం లోపులో తిరిగి అమ్మేస్తే, 15 శాతం చొప్పున మూలధన లాభాల పన్ను చెల్లించాలి. దీనిని స్వల్పకాలిక మూలధన లాభాల పన్ను (%హ్రశీతీ-వతీఎ ఝజూఝశ్రీ +ఖఅం ఖఇ%) అంటారు. అంటే, ఒక పెట్టుబడిదారు లిస్టెడ్ షేర్ని కొనుగోలు చేసిన ఒక సంవత్సరంలోపు విక్రయిస్తే, దానిలో వచ్చే లాభంపై 15 శాతం చొప్పున స్వల్పకాలిక మూలధన లాభాల పన్ను చెల్లించాలి. ఈ వ్యవధి ఏడాది కంటే ఎక్కువ %ీ% లాభం రూ. 1 లక్ష కంటే ఎక్కువ ఉంటే, 10 శాతం చొప్పున దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను కట్టాలి.

**ఆస్తి తరగతిని బట్టి వర్గం మార్పు** ంపన్ను చెల్లింపుదార్లు వివిధ అసెట్ క్లాస్లో పెట్టుబడులపై మూలధన లాభాల పన్ను చెల్లించాలి. నేరుగా షేర్లలో పెట్టుబడి పెడితే, వాటిని అమ్మినప్పుడు మూలధన లాభాల పన్ను చెల్లించాలి. మ్యూచువల్ ఫండ్స్ ద్వారా ఈక్విటీ లేదా డెట్లో పెట్టుబడి పెట్టినా కూడా క్యాపిటల్ గెయిన్స్ టాక్స్ వర్తిస్తుంది. బంగారం, వెండి వంటి లోహాలపై వచ్చిన లాభాలు కూడా మూలధన లాభాల పన్ను పరిధిలోకి వస్తాయి. అయితే, ఆస్తి వర్గం, దానిని హోల్డ్ చేసిన వ్యవధి, పరిమితులపై మూలధన లాభాల పన్ను ఆధారపడి ఉంటుంది.

## త్వరలో ఒకటే దేశం ఒకటే గోల్డ్ రేటు

భారతీయులు సహజంగానే పసిడి ప్రియులు. అయితే దీనినే దేశంలోని కొందరు పసిడి వ్యాపారులు తమ పబ్బం గడుపుకునేందుకు చాలా కాలంగా వినియోగించుకుంటున్నారు. వేరువేరు ప్రాంతాల్లో వ్యాపారులు వివిధ రేట్లకు గోల్డ్ విక్రయిస్తూ ప్రజలను మాయ చేస్తున్నారు. దీంతో చాలా మందికి సహజంగా ఉండే అనుమానం ఎందుకు రేట్లలో తేడా ఉంటుందనే. అయితే దీనిని పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేసింది.

**త్వరలో వన్ఆనేషన్ఆవన్ఆగోల్డ్ రేటు పాలసీ** : దేశంలో పసిడి విక్రయాల్లో పారదర్శకతను తీసుకురావటానికి భారత ప్రభుత్వం కొత్తగా వన్ నేషన్ వన్ గోల్డ్ రేటు పాలసీని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. దీనిపై ఇండియన్ జువెలర్స్ అండ్ బులియన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా , ఆల్ ఇండియా జెమ్ అండ్ జువెలరీ డొమెస్టిక్ కౌన్సిల్ పరిశ్రమలోని వివిధ వాటాదారులతో చర్చలు జరుపుతున్నాయి. కొత్త విధానాన్ని సెప్టెంబర్లో తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నందున దీనిపై త్వరలోనే ఏకాభిప్రాయానికి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ విధానం అమలులోకి వస్తే దేశవ్యాప్తంగా బంగారం ధరలు ఒకే స్థాయిలో కొనసాగుతాయి. అంటే ఎవరైనా వ్యక్తి దేశంలో ఏ మూలన బంగారం కొనాలన్నా దాని ధర ఒక్కటిగా ఉంటుంది.

**ధరల ఏకీకృతం కోసం కొత్త పాలసీ:** వాస్తవానికి బంగారం ధర ప్రారంభంలో యుఎస్ డాలర్లలో ఉండేది. భారత్ తన బంగారం అవసరాల కోసం అధికంగా దిగుమతులపై ఆధారపడటం వల్ల.. కరెన్సీ మారకం రేటు, వివిధ సుంకాలు దేశీయంగా బంగారం ధరను మరింత ప్రభావితం చేస్తున్నాయి. ఈ క్రమంలో అమెరికా డాలర్ బలపడితే దేశీయంగా బంగారం ధరలు పెరుగుతాయి. అయితే ప్రస్తుతం దేశీయంగా పసిడి ధరలను దేశవ్యాప్తంగా ఏకీకృతం చేసేందుకు కొత్త విధానాన్ని తీసుకొస్తున్నందున రానున్న కాలంలో వినియోగదారుల్లో విశ్వాసాన్ని పెరుగుతుందని ఆల్ ఇండియా జెమ్ %ీ% జ్యువెలరీ డొమెస్టిక్ కౌన్సిల్ ఛైర్మన్ సయం మెహ్రా అభిప్రాయపడ్డారు. అలాగే వ్యత్యాసాలు తగ్గి మార్కెట్లో వ్యాపారుల మధ్య ఆరోగ్యకరమైన పోటీ వస్తుందని అభిప్రాయపడ్డారు. వాస్తవానికి లాజిస్టికల్ ఖర్చులు, విభిన్న డిమాండ్, సరఫరా డైనమిక్స్లో తేడాల కారణంగా బంగారం ధరలు దేశంలోని వివిధ రాష్ట్రాల్లోని నగరాల్లో మారుతూ ఉంటాయి. ఈ కారకాలు ధరలో అసమానతలను సృష్టిస్తాయి. ఏకీకృత ధరల విధానం ఈ సమస్యలను పరిష్కరించి దేశవ్యాప్తంగా స్థిరత్వాన్ని నిర్ధారిస్తుంది. ఇప్పటికే తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ఆభరణాల పరిశ్రమ జీఎస్టీ తో సహా పారదర్శకత చర్యలను అవలంబించడం, తప్పనిసరి హాల్మార్క్ ప్రత్యేక గుర్తింపు సంఖ్యలను అమలు చేయడంలో వేగంగా ముందుకు సాగుతోంది. అలాగే దేశవ్యాప్తంగా ఒకే గోల్డ్ రేటును తీసుకొచ్చేందుకు ప్రస్తుతం వివిధ పరిశ్రమల సంఘాలతో చర్చలు జరుగుతున్నాయని, వారి నుంచి స్పందన కూడా సానుకూలంగా ఉందని ఐబిజేఏ జాతీయ ప్రతినిధి కుమార్ జైన్ తెలిపారు.

**ఏడాది చివరికి కొత్త విధానం** అన్ని సవ్యంగా జరిగితే ఈ ఏడాది చివరిలోపు కనీసం దేశంలోని ప్రముఖ గోల్డ్ జ్యువెలరీ వ్యాపారుల ద్వారా అయినా కొత్త విధానాన్ని అమలులోకి తీసుకురావాలని చూస్తున్నట్లు కుమార్ జైన్ పేర్కొన్నారు. సెప్టెంబరు సమావేశంలో దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇది మార్కెట్లో పసిడి విక్రయాల్లో ధరల మాయాజాలం ప్రదర్శించి కొనుగోలుదారులను మోసం చేస్తున్న వ్యాపారులను అరికట్టేందుకు దోహదపడుతుందని నిపుణులు చెబుతున్నారు.

## పిహెచ్ఐఎన్ డెఫ్ స్కూల్ మౌలిక వసతులను మెరుగుపర్చిన స్కిల్ సాఫ్ట్ ఇండియా

హైదరాబాద్ : స్కిల్సాఫ్ట్ ఇండియా ఇటీవల హైదరాబాద్, మలక్ పేట్ లోని పీపుల్ విత్ హియరింగ్ ఇంపెయిర్డ్ నెట్ వర్క్ డెఫ్ స్కూల్ లో ముఖ్యమైన మౌలిక సదుపాయాల మెరుగుదలను పూర్తి చేసింది. కొత్త భవనం, మొదటి అంతస్తుల నిర్మాణానికి నిధులను స్కిల్సాఫ్ట్ ఇండియా సమకూర్చింది. ఈ కార్యక్రమం రెసిడెన్షియల్ పాఠశాలలోని 120 మంది విద్యార్థులు, 10 మంది సిబ్బందికి ప్రయోజనం చేకూరుస్తుంది.ఈ విధమైన మెరుగుదల ఎక్కువ మంది విద్యార్థులకు వసతి కల్పించడం, కొత్త నివాస సదుపాయాన్ని నిర్మించడం, పరిశుభ్రత మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఆన్-సైట్ కంప్యూటర్ ల్యాబ్, డిజిటల్



క్లాస్ రూమ్ను ఏర్పాటు చేయడం, డిజిటల్ లెర్నింగ్ కోసం విద్యార్థులు అద్దె కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరాన్ని తొలగించడం ఇందులో ముఖ్యాంశం. ఇది విద్యార్థులు నేర్చుకోవడానికి, వారి కార్యకలాపాలకు తగినంత స్థలాన్ని అందిస్తుంది. ప్రాజెక్ట్ లో భాగంగా కేబుల్స్, ఫ్యాన్లు, ఆవరణ అంతటా లైటింగ్ సిస్టమ్ వంటి అవసరమైన ఎలక్ట్రికల్ ఫిట్టింగ్లు కూడా ఉన్నాయి. అదనంగా, పాఠశాల తాజా కోట్ పెయింట్, మూడు కొత్త పూర్తిస్థాయి వాష్రూమ్లను పొందింది.కొత్త కంప్యూటర్ ల్యాబ్, డిజిటల్ క్లాస్రూమ్లు విద్యార్థుల ప్రయాణ సమయాన్ని ఆదా చేస్తాయి. పాఠశాలకు వార్షిక అద్దె ఖర్చు రూ. 4 లక్షలు ఆదా అవుతుంది. విద్యార్థుల విద్యా ప్రయాణానికి మద్దతుగా 140 కొత్త స్కూల్ యూనిఫారాలను కూడా స్కిల్సాఫ్ట్ ఇండియా అందించింది. మెరుగుపర్చిన కేంద్రాన్ని స్కిల్సాఫ్ట్ వైస్ ప్రెసిడెంట్, జనరల్ మేనేజర్ రామ కృష్ణన్ ప్రారంభించారు.

## పేటీఎంలో వి, జియో మరియు ఎయిర్టెల్ రీఛార్జ్లు

పేటీఎం, భారతదేశంలోని ప్రముఖ చెల్లింపులు మరియు ఆర్థిక సేవల పంపిణీ సంస్థ, ఆన్లైన్ మొబైల్ రీఛార్జ్తో సహా అనేక రకాల సేవలను అందిస్తుంది. రిలయన్స్ జియో, ఎయిర్టెల్ మరియు వొడాఫోన్ ఐడియా వంటి ప్రధాన నెట్వర్క్ ప్రొవైడర్ల నుండి టారిఫ్ పెంపుతో, పేటీఎం కస్టమర్లకు వారి మొబైల్ రీఛార్జ్లను సమర్థవంతంగా నిర్వహించడానికి అనుకూలమైన ఎంపికలను అందిస్తుంది.పేటీఎం ప్రతినిధి మాట్లాడుతూ, "మా ప్లాట్ఫారమ్లో రోజువారీ సగటుతో పోలిస్తే మేము మొబైల్ రీఛార్జ్లలో 15-20% పెరుగుదల నమోదు చేశాము. దీర్ఘకాలిక ప్రణాళికలకు కూడా ప్రాధాన్యత పెరిగింది," అని అన్నారు.ఇది డేటా, అపరిమిత ప్యాక్ లేదా టాప్-అప్ల కోసం అయినా, పేటీఎం విస్తృతమైన రీఛార్జ్ ప్లాన్లను అందిస్తుంది, వినియోగదారులు తమ టెలికాం ఆపరేటర్ ఆధారంగా వారి అవసరాలకు తగినదాన్ని ఎంచుకోవడానికి అనుమతిస్తుంది.పేటీఎం అనేది సెల్ఫోన్ రీఛార్జ్ల కోసం అత్యంత అనుకూలమైన ప్లాట్ఫారమ్ ఎందుకంటే దాని ఉపయోగించడానికి సులభమైన ఇంటర్ఫేస్ మరియు అనేక ఇతర ప్రయోజనాలు. ఇవి సౌకర్యవంతమైన చెల్లింపు ఎంపికలతో పాటు రీలోడ్ రిమైండర్లు, ప్రమోషన్లు మరియు క్యాష్బ్యాక్ ప్రోత్సాహకాలను కలిగి ఉంటాయి.యాప్లో వినియోగదారులు తమ మొబైల్ నంబర్లను మరియు రీఛార్జ్ ప్లాన్లను సేవ్ చేసుకోవడానికి అనుమతించడం ద్వారా, పేటీఎం భవిష్యత్ లావాదేవీలకు సజావు అనుభవాన్ని అందిస్తుంది. మారుతున్న టెలికాం ల్యాండ్స్కేప్ మధ్య వినియోగదారులను కనెక్ట్ చేయడానికి పేటీఎం నమ్మదగిన పరిష్కారాన్ని అందిస్తుంది.

## బిజినెస్‌ల కోసం మెటా వెరిఫైడ్ సబ్‌స్క్రిప్షన్

మెటా ఇప్పుడు భారతదేశంలో ఫేస్బుక్ మరియు ఇన్స్టాగ్రామ్లో బిజినెస్ల కోసం కోసం మెటా వెరిఫైడ్ సబ్స్క్రిప్షన్ ప్లాన్లను పరిచయం చేసింది. వ్యాపారాలు తమ యాప్లలో తమ లక్ష్యాలను సాధించడంలో సహాయపడటానికి మెటా అత్యంత విలువైన సబ్స్క్రిప్షన్ టూల్కిట్ను ఎలా అందించగలదో తెలుసుకోవడానికి కంపెనీ గత సంవత్సరం వ్యాపారాల కోసం మెటా వెరిఫైడ్ని చిన్న పరీక్షనుప్రవేశ పెట్టింది. , మెటా ప్రారంభ పరీక్షను ఒక సబ్స్క్రిప్షన్ ప్లాన్ నుంచి నాలుగుకి విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. గత నెలలో కంపెనీ తన కాన్వర్సేషన్ సదస్సులోప్రకటించిన బిజినెస్ల కోసం మెటా వెరిఫైడ్ను వాట్సప్లో అందుబాటులోకి తీసుకువచ్చి, దాన్ని అనుసరిస్తోంది. ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్లలో విస్తరించిన మెటా వెరిఫైడ్ బిజినెస్ ఆఫర్లో వెరిఫైడ్ బ్యాడ్జ్తో పాటు మెరుగుపరచిన ఖాతా మద్దతు, నకిలీ వ్యక్తుల నుంచి రక్షణ, డిస్కవరీ మరియు కనెక్షన్కి మద్దతిచ్చే అదనపు ఫీచర్లు ఉన్నాయి. ఈ ఫీచర్లన్నీ కలిసి మెటా యాప్లలో అనేక రకాల వ్యాపార అవసరాలు, కార్యకలాపాలను వృద్ధి చేస్తూ, మద్దతునిచ్చే అవకాశాన్ని వ్యాపారాలకు అందిస్తాయి. కంపెనీ గత ఏడాది పరీక్షను ప్రారంభించినప్పటి నుంచి వ్యాపారాల నుంచి అలాగే మార్కెట్ పరిశోధన నుంచి వచ్చిన ఫీడ్బ్యాక్ ఆధారంగా మెటా మెరుగైన ఆఫర్లను అందిస్తోంది. విశ్వసనీయతను అందించడంలో, వినియోగదారులు వారితో పరస్పర చర్చకు మరింత విశ్వాసాన్ని అందించడం ద్వారా ధృవీకరణ పొందే సామర్థ్యాన్ని తాము విలువైనదిగా భావిస్తున్నామని వ్యాపార యజమానులు మెటాకి చెప్పారు. వాస్తవానికి, ధృవీకరించబడిన బ్యాడ్జ్ మెటా వెరిఫైడ్కు సబ్స్క్రయిబ్ చేసేందుకు రిపోర్ట్ చేసిన ప్రధాన కారణాలలో ఒకటిగా కొనసాగుతోంది.మెటా వెరిఫైడ్తో, వ్యాపారాలు మెటా యాప్లలో విశ్వసనీయతను పెంచుకునేందుకు, తమ బ్రాండ్ను విస్తరించుకునేందుకు కొత్త మార్గాలను చూపిస్తాయి. మెటా వెరిఫైడ్ ఇప్పుడు నాలుగు సబ్స్క్రిప్షన్ ప్లాన్లను అందజేసి వ్యాపారాలకు వారి అవసరాలకు బాగా సరిపోయే ప్లాన్ని ఎంచుకునేందుకు పలు ఎంపికలను అందిస్తుంది. భారతదేశంలోని సబ్స్క్రిప్షన్ ప్లాన్లు ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ లేదా వాట్సప్లోని వ్యాపారాల కోసం ఈ సమయంలో ఐఓఎస్ లేదా ఆండ్రాయిడ్ ద్వారా మాత్రమే కొనుగోలు చేసేందుకు అందుబాటులో ఉన్నాయి. ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ లేదా వాట్సప్ కోసం మెటా వెరిఫైడ్ను కొనుగోలు చేయడానికి లేదా ఫేస్బుక్ మరియు ఇన్స్టాగ్రామ్ కోసం బండిల్గా కొనుగోలు చేసేందుకు వ్యాపారాలకు అవకాశం ఉంటుంది. అన్ని ప్లాన్లు ధృవీకరించిన బ్యాడ్జ్, ఖాతా మద్దతు మరియు నకిలీ ఖాతాల నుంచి రక్షణ ఫౌండేషన్ టూల్కిట్ను అందిస్తాయి. ఆపై మెటా యాప్లలో వ్యాపారులు తమ ప్రయాణంలో ఎక్కడున్నారో దృష్టిలో ఉంచుకుని వారికి మద్దతునిచ్చేందుకు అదనపు ఫీచర్లను అందించడం ద్వారా ఆయా ప్లాన్లను జారీ చేస్తోంది. వ్యాపారుల నిర్దిష్ట లక్ష్యాలు, మెటా యాప్లలోని కార్యాచరణ ఆధారంగా నాలుగు ప్లాన్లలోని ప్రయోజనాల విలువ మారవచ్చు.అన్ని ఆఫర్లలో మెరుగైన మద్దతు కీలకంగా ఉంటుంది. మెటా సపోర్ట్ ఏజెంట్లతో చాట్ లేదా ఇ-మెయిల్కు యాక్సెస్తో మొదలవుతుంది. ప్రత్యేక కేస్ మానిటరింగ్కు ఏజెంట్ నుంచి తిరిగి కాల్ చేయమని అభ్యర్థిస్తుంది. అదేవిధంగా, ఒక వ్యాపారి వారు ప్లాన్లను పెంచుకుంటున్నప్పుడు మరిన్ని లింక్లను జోడించవచ్చు లేదా మెటా యాప్లలో వారి ఉనికి విస్తరిస్తున్నప్పుడు తమ ప్రొఫైల్ను మెరుగుపరుచుకునేందుకు మరిన్ని ఫీచర్లను యాక్సెస్ చేయవచ్చు.వ్యాపారాల కోసం మెటా వెరిఫైడ్ ప్లాన్లు నెలకు ఒక యాప్కు రూ.639 నుంచి ప్రారంభమవుతాయి మరియు రూ.21,000 వరకు ఉంటాయి. ఇది నెలకు రెండు యాప్లకు ప్రారంభ తగ్గింపు రేటు.సైన్ అప్ చేసుందకు ఆసక్తి ఉన్న వ్యాపారులు వారి అర్హతను తనిఖీ చేయవచ్చు మరియు యాప్లోని వారి ప్రొఫెషనల్ డ్యాష్బోర్డ్ నుంచి లేదా మెటా %ఝతీఎవఅస్త్ర శ్రీఖఅఎఅస్త్ర జూఖ్రవ%ని సందర్శించడం ద్వారా ఆన్బోర్డింగ్ ప్రక్రియను ప్రారంభించవచ్చు.

## ఫ్లిప్‌కార్ట్‌తో జతకట్టిన బజాజ్




భారతదేశంలో ఇటీవల కాలంలో ఈ-కామర్స్ సైట్స్ ద్వారా అమ్మకాలు బాగా పెరిగాయి. ఈ-కామర్స్ సైట్స్ అయిన అమెజాన్, ఫ్లిప్ కార్ట్ ప్రత్యేక ఆఫర్లతో సేల్స్ డేస్ను నిర్వహించడంతో వినియోగదారులు ఆన్లైన్ షాపింగ్ను ఇష్టపడుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు కూడా డెలివరీ నెట్వర్క్ను విస్తరించడంతో అమ్మకాలు తారాస్థాయికు చేరాయి. తాజాగా ప్రముఖ కంపెనీ అయిన బజాజ్ ఆటో భారతీయ ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్కార్ట్తో కలిసి పనిచేసినట్లు ప్రకటించింది. ఫలితంగా బజాజ్ మోటార్సైకిళ్ల మొత్తం శ్రేణి ఇప్పుడు ఫ్లిప్కార్ట్లో ఆన్లైన్లో కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉంటాయి. ప్రారంభ దశలో ఈ సదుపాయం భారతదేశంలోని 25 నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉంది, అయితే కంపెనీ క్రమంగా దాని పరిధిని విస్తరించాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో బజాజ్ బైక్ ఆన్లైన్ డెలివరీ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.ఫ్లిప్కార్ట్ కూడా ఇకపై వినియోగదారులు ఎలాంటి శ్రమ లేకుండా తక్కువ ధరకే బజాజ్ బైక్స్ను అందిస్తామని ప్రకటించింది. అయితే ఆన్లైన్ విక్రయాలను పెంచేందుకు బజాజ్ ఇప్పటికే ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. రూ.5,000 తక్షణ తగ్గింపుతో పాటు 12 నెలల నో-కాస్ట్ ఈఎంఐ, బ్యాంకు కార్డుల ఆఫర్లను అందిస్తుంది. బజాజ్ ప్రస్తుత పోర్ట్ఫోలియోలో భారతదేశంలో వివిధ రకాల ద్విచక్ర వాహనాలు ఉన్నాయి. ప్రపంచంలోనే మొట్టమొదటి సీఎన్జీతో నడిచే మోటార్సైకిల్ ఫ్రీడమ్ను ఇటీవల బజాజ్ విడుదల చేసింది. బజాజ్ లైనప్లోని ఇతర బైక్లలో ప్లాటినా 100 నుంచి డొమినార్ 400, పల్సర్ ఎన్ఎస్ 400 జెడ్ వంటి పెర్ఫార్మెన్స్ మోటార్సైకిళ్లు వంటి సరసమైన ధరలక ఫ్లిప్కార్ట్లో అందుబాటులో ఉండనున్నాయి. అలాగే బజాజ్ కంపెనీకు చెందిన ఎలక్ట్రిక్ స్కూటర్ను ఫ్లిప్ కార్ట్లో విక్రయించనుంది. ప్రస్తుతం ఈ-చేతక్ ధరలు రూ. 1.10 లక్షలు (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభం అవుతున్నాయి.

### 'బడ్జెట్ లో ట్యాక్స్ విధానం సరళంగా ఉండాలి, మధ్య తరగతికి ఊరట నివ్వాలి'

## కేంద్రానికి అసోచమ్ సూచన

ఢిల్లీ : మరో కొన్ని రోజుల్లో కేంద్ర బడ్జెట్ 2024-25 పార్లమెంటులో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్పించనున్నారు. ఈ బడ్జెట్లో పన్ను చెల్లింపుదారులకు, ముఖ్యంగా తక్కువ ఆదాయం ఉన్న వారికి ఊరట కలిగించేలా నిబంధనలు రూపొందించాలని .. అలా చేయడం వల్ల ప్రజల ఆర్థిక శక్తి పెరుగుతుందని ఆర్థిక మంత్రికి ది అసోసియేషన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా (అసోచమ్) సూచనలు చేసింది. మూడోసారి అధికారంలోక వచ్చిన తరువాత మోదీ ప్రభుత్వం ప్రవేశ పెట్టబోయే పూర్తి స్థాయి బడ్జెట్ జూలై 23న లోక్ సభలో సమర్పిస్తారు. ఈ బడ్జెట్ లో కార్పొరేట్ పన్నులు తగ్గించాలని, పన్ను మినహాయింపులపై దృష్టి పెట్టాలని దీని వల్ల దేశం ఆర్థికంగా అభివృద్ధి జరుగుతుందని అసోచమ్ విశ్లేషణ.

టాక్స్ విధానం సరళంగా ఉండాలి "టాక్స్ విధానం సరళం చేస్తే దేశంలోకి పెట్టుబడులు వస్తాయి. వ్యాపార అనుమతులు పొందేందుకు కూడా వీలుంటుంది. దాంతో పాటు కార్పొరేట్ పన్నుల శాతం తగ్గించాలి, దశల వారీగా కొన్ని పన్ను మినహాయింపులు ఇవ్వాలి. దీని వల్ల భారత దేశంలో పన్ను విధానం సమర్థవంతంగా పనిచేస్తుంది.. ఆర్థిక అభివృద్ధి జరుగుతుంది," అని అసోచమ్ ప్రకటించింది.

ఇన్వెస్టిమెంట్ ఇన్ ఫర్మేషన్ అండ్ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ.. ఇక్రా ప్రకారం.. ఫిస్కల్ డెఫిసిట్ టార్గెట్ ఈ బడ్జెట్లో 4.9 నుంచి 5 శాతం ఉంటుంది. అయితే ఫిబ్రవరి 2024న ప్రవేశ పెట్టిన ఇంటరిమ్ బడ్జెట్ లో ఈ టార్గెట్ 5.1 శాతంగా ఉంది. అయితే క్యాపిటర్ ఎక్స్ పెండిచర్ టార్గెట్ 11.1 లక్షల కోట్ల టార్గెట్ లో ఏ మార్పు ఉండదు. ఈసారి బడ్జెట్ లో దేశ ఆర్థిక అభివృద్ధి, తక్కువ ఆదాయం ఉన్న ప్రజలపై దృష్టి పెట్టాలని జూపర్ ఇన్ సూర్ టెక్ సహవ్యవస్థాపకుడు మయాంక్ గుప్త సూచించారు. "ప్రజలకు ఆదాయపు పన్ను మినహాయింపు కోసం సెక్షన్ 80 సి పరిధిని పెంచాలి. దీని వల్ల ఇన్సూరెన్స్ పాలసీ తీసుకునే ప్రజల సంఖ్య పెరుగుతుంది," అని ఆయన అన్నారు.

డెలాయిట్ ఇండియాలో పనిచేసే ఆర్థికవేత్త రుమ్కీ మజూమ్ దార్.. కేంద్ర ప్రభుత్వం.. ప్రొడక్ట్ లింక్ డ్ స్కీమ్ లపై ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి, ముఖ్యంగా ఎక్కువ ఉద్యోగాలు కల్పించే వాటిపై దృష్టి సారించాలి. ఎలెక్ట్రానిక్స్, సెమికండక్టర్ చిప్స్ తయారీ రంగంతో పాటు టెక్స్ టైల్, హాండిక్రాఫ్ట్, లెదర్ ఉత్పత్తులను కూడా జాబితాలో చేర్చాలని ఆమె అన్నారు.రెలిగెర్ ఫిన్ వెస్ట్ పంకజ్ శర్మ విశ్లేషణ ప్రకారం.. ఎం ఎస్ ఎంఈలకు వడ్డీలో సబ్సీడీ ఇవ్వాలి, ఈ రంగంలో సరళంగా రుణాలు పొందే విధానం రూపొందించాలి. ముఖ్యంగా డిజిటర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లో పెట్టుబడులను ప్రోత్సహించే విధంగా నియమాలు ఉండాలి.చివరగా అసోచమ్ సభ్యులు.. వ్యవసాయ రంగం కోసం విధానాలు రూపొందించాలని, రైతుల ఆదాయం పెంచేందుకు దృష్టిసారించాలని అన్నారు. దీనికోసం కాంట్రాక్ట్ ఫార్మింగ్, అగ్రి ఇన్ఫ్రాస్ట్రక్చర్ లో పెట్టుబడులను ప్రోత్సహించే విధానాలు తీసుకురావాలని కేంద్రాన్ని సూచించారు.

## విద్యారంగానికి కేంద్ర బడ్జెట్ లో ప్రాధాన్యం ఎంత?



విద్యతోనే బంగారు భవిష్యత్తు, విద్యతోనే దేశాభివృద్ధి, విద్యతోనే స్వావలంబన సాధ్యం. విద్యకు అంత ప్రాధాన్యం ఇవ్వాలని కొఠారి కమిషన్ ఏనాడో చెప్పింది. దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుందని గుర్తు చేసింది. అంతే కాదు.. జీడీపీ లో 6 శాతం విద్యారంగానికి కేటాయించాలని 1968లోనే స్పష్టం చేసింది. ఆ తర్వాత ఏర్పాటైన కమిటీలు, కమిషన్లు, విద్యకు సంబంధించి విధాన పత్రాలు కూడా ఈ రంగం ప్రాధాన్యాన్ని గుర్తించాయి. కానీ కొఠారి కమిషన్ సూచనల మేరకు 1999 మినహా ఏ నాడూ నిధుల కేటాయింపు, జీడీపీలో 4.15 శాతం దాటిన దాఖలాలు లేవు. దాదాపు 3.1 శాతం వద్దే కేటాయింపులు నిలిచిపోయాయి. జాతీయ విద్యావిధానం -2020 ప్రకటించిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తిరిగి విద్యారంగం ప్రాధాన్యతను గుర్తించినట్లుగా చెప్పుకోవాలి.విద్యా కేటాయింపుల మొత్తం జీడీపీలో 6 శాతానికి చేర్చేందుకు కృషి చేస్తామని పునరుద్ఘాటించింది. అయితే ఈ లక్ష్యాన్ని ఎప్పటిలోగా చేరుకుంటామన్న ప్రస్తావన మాత్రం లేదు. పడిపోయిన సామర్థ్యంపాఠశాల విద్యలో గణితంతో పాటు ఆంగ్లం,ెలుగు సబ్జెక్టులు కీలకం. ఈ రెండింటిలో విద్యార్థుల అభ్యసనా సామర్థ్యం సన్నగిల్లడం ఆందోళనకర విషయమే. చదవడంలో, గణించడంలోనూ విద్యార్థుల సామర్థ్యం 2012 నాటి స్థాయికి పడిపోయిందని యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్టు (అసర్ నివేదిక) నిర్ధారించింది. కరోనా మహమ్మారి కారణంగా పిల్లల అభ్యసనా సామర్థ్యం తీవ్రంగా ప్రభావితమైందని తెలిపింది.2018-22 మధ్య దేశవ్యాప్తంగా 7 లక్షల మంది విద్యార్థులను సర్వే చేసి మరీ.. నిగ్గు తేల్చారు. కరోనాతో దాదాపు రెండేళ్లపాటు పాఠశాలలు మూతపడడంవల్ల విద్యాభ్యాసం విషయంలో గతంలో సాధించిన మెరుగుదల కూడా దెబ్బతిన్నట్టు నివేదిక పేర్కొంది. దీనికి సంబంధించి విద్యారంగాన్ని తిరిగి గాడిలో పెట్టడానికి సర్కారు ఎలాంటి చర్యలు తీసుకుంటుదనేది ఆసక్తికరంగా మారింది.బాలికలకు ప్రోత్సాహం కరువుప్రభుత్వం దృష్టి సారించాల్సిన మరో ప్రధాన సమస్య బాలికా విద్య(గర్ల్ చైల్డ్ ఎడ్యుకేషన్). 11-16 ఏళ్ల విద్యార్థినుల్లో చాలా మంది చదువుకు దూరమవుతున్నారు. బాలికల్లో డ్రాపవుట్లను తగ్గించడానికి, బాలికా విద్యను ప్రోత్సహించే లక్ష్యంతో 2008-09 నుంచే పథకాలు చేపట్టారు. కానీ ఫలితాలు నిరాశాజనకంగా కనిపిస్తున్నాయి. 2022 గణాంకాలను చూస్తే.. పట్టణ బాలికల్లో 23.5% మాత్రమే స్కూళ్లల్లో చేరడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

**పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా..** పరిశ్రమల అవసరాల తగ్గట్టు విద్యావిధానం లేకపోవడం పెద్దలోటు. యువత అత్యధికంగా ఉన్న దేశం మనదే. ఆ యువశక్తిని వినియోగించడం ద్వారా దేశ ఉత్పాదకతను పెంచి దేశాన్ని సుసంపన్నం చేయొచ్చు. కానీ ప్రస్తుత విద్యావిధానం.. వారికి ఉపాధి కల్పించలేకపోతోంది. ఏటా గ్రాడ్యుయేట్లు అవుతున్న వారిలో మూడోవంతు మంది మాత్రమే ఉద్యోగాలు పొందగలుగుతున్నారు. మిగతా రెండొంతుల మంది నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. నిరుద్యోగితకు ఊతమిస్తున్న ఈ పరిస్థితిని తక్షణమే చక్కదిద్దాల్సిన అవసరం ఉంది.

**నైపుణ్యం ఏదీ?** పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా నిపుణులను తయారు చేసేలా విద్యావిధానాన్ని పరిపుష్టం చేయాలి. అత్యధిక విద్యార్థుల్లో నైపుణ్య లేమి ఈ రోజు మన దేశంలో అతి పెద్ద సమస్య. గ్రామీణ విద్యార్థుల పరిస్థితి మరీ దారుణం. స్కిల్ డెవలప్మెంట్ వారికి అందని పండుగానే మిగిలింది. డిజిటైజేషన్ దిశగా దేశం అడుగులేస్తున్న క్రమంలో యువతలో సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అలాగే విదేశీ విశ్వవిద్యాలయాలతో ఒప్పందాలు చేసుకుని.. భారతీయులకు మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేయాలి.

**ఏం చేయాలి?** విద్యారంగానికి నిధులను కేటాయిస్తున్నా.. వాటిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవడం లేదు. ఆ బడ్జెట్ను సంపూర్ణంగా ఉపయోగించుకోవాలి. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలి. టెక్నాలజీ ఆధారిత లెర్నింగ్, స్కాలర్షిప్లు, గ్రాంట్లకు మరిన్ని నిధులు కేటాయించాలి. జాతీయ విద్యా విధానం(%చీజూ%) లక్ష్యాలకు అనుగుణంగా ఉచిత ట్యూషన్లకు అవకాశం కల్పించాలి. లేదంటే ట్యూషన్ల లో రాయితీ అందజేయాలి.

**నిధుల కేటాయింపు ఇలా..**

సంవత్సరయకేటాయింపు-వ్యత్యాసయ-వ్యత్యాసం
ఋ(రూ.కోట్లలో)%-%(గత బడ్జెట్తో..)%-%(శాతం)

| | | | |
|---|---|---|---|
| 2017-18 | 81,868 | %- | - |
| 2018-19 | 85,010 | 3,142 | 3.84 |
| 2019-20 | 94,854 | 9,844 | 11.58 |
| 2020-21 | 99,312 | 4,458 | 4.7 |
| 2021-22 | 93,224 | -6,088 | -6.13 |
| 2022-23 | 1,04,278 | 11,052 | 11.86 |

%2024 సంవత్సరంలో లోక్ సభ ఎన్నికల కారణంగా ఫిబ్రవరిలో ఇంటరిమ్ బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఆ గణంకాలు లెక్కలోకి తీసుకోలేదు. జూలై 2024లో కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో బడ్జెట్ ప్రవేశపెడుతుంది.

## మే నెలలో 19.50 లక్షల కొత్త ఉద్యోగాలు ఈపీఎఫ్ఓ నివేదిక

ఢిల్లీ: దేశవ్యాప్తంగా ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల్లో ఒక్క మే నెలలోనే 19.50 లక్షల ఉద్యోగకల్పన జరిగిందని ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ తెలిపింది. మే నెలలో 19.50 లక్షల మంది సభ్యులు ఈపీఎఫ్ఓ చందాదారులుగా చేరారని వెల్లడించింది. శనివారం ఇందుకు సంబంధించిన డేటాను విడుదల చేసింది. నివేదిక ప్రకారం.. మే 2023తో పోలిస్తే, మే 2024లో 19.62 శాతం మంది ఎక్కువగా ఈపీఎఫ్ఓ చందాదారులుగా మారారని వెల్లడించింది. ఉద్యోగావకాశాలు, ఉద్యోగుల అవకాశాలపై అవగాహన పెరగడం, ఇతర కార్యక్రమాల వల్ల సభ్యుల చేరిక పెరిగిందని కార్మిక మంత్రిత్వ శాఖ తెలిపింది.2024 మే లో ఈపీఎఫ్ఓ లో 9.85 లక్షల మంది కొత్త సభ్యులు చేరారు. మునుపటి నెల ఏప్రిల్తో పోలిస్తే నమోదిత శాతం 10.96 పెరిగింది. అయితే కొత్త ఉద్యోగులలో కొందరు ఇది వరకే ఈపీఎఫ్ఓలో సభ్యులుగా ఉండి ఒక కంపెనీ నుంచి మరో సంస్థకు మారిన వారు కూడా ఉన్నారు. అధికారికంగా పే రోల్ (ఉద్యోగాల) డేటా విడుదల చేస్తున్న 2018 ఏప్రిల్ తర్వాత ఈ స్థాయిలో ఉద్యోగాలు లభించడం ఇదే తొలిసారి అని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**2023లో వృద్ధి ఎంతంటే..** 2023 ఏప్రిల్తో పోలిస్తే 11.5 శాతం వృద్ధి నమోదైంది. వీరిలో 18-25 ఏళ్లలోపు వారే 58.37 శాతంగా ఉన్నారు. పే రోల్ డేటా ప్రచురించడం మొదలయ్యాక ఆ వయసు వారికి ఈ స్థాయిలో ఉద్యోగాలు లభించడం కూడా ఇప్పుడే. గతంలో 14.09 లక్షల మంది సభ్యులు ఈపీఎఫ్ఓ నుంచి బయటకి వచ్చి, మళ్లీ మేలో చేరారు. 2023 మేతో పోలిస్తే ఇలా చేరిన వారి సంఖ్య 23.47 శాతం పెరిగింది. శ్రామిక శక్తిలో మహిళల భాగస్వామ్యం కూడా ఉంది. కొత్తగా చేరిన వారిలో మహిళలే 2.48 లక్షల మంది ఉన్నారు. 2023 మేతో పోలిస్తే వీరి సంఖ్య 12.15 శాతం పెరిగింది. రాష్ట్రాల వారీగా మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, గుజరాత్, హరియాణాల నుంచి అత్యధికంగా ఈపీఎఫ్ఓలో సభ్యులుగా చేరారు. ఈ 5 రాష్ట్రాల వాటాయే 58.24 శాతంగా ఉంది. ఒక్క మహారాష్ట్ర వాటానే 18.87 శాతంగా ఉండటం విశేషం.

